సాక్షి సంగారెడ్డి

శనివారం । 13 । మే । 2023



డ్రైవర్ నిర్లక్ష్యం.. దంపతుల దుర్మరణం

బైక్, డీసీఎం ఢీకొన్న ఘటనలో దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈఘటన మెదక్– నర్సాపూర్ రహదారిలోని రెడ్డిపల్లి సమీపంలో చోటు చేసుకుంది. IIలో



సీఎం కప్ క్రీడలకు సర్వం సిద్ధం

ఈ నెల15 నుంచి నిర్వహించ తలపెట్టిన సీఎం కప్ క్రీడలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆదేశించారు. IIIలో

అందరికీ నెగెటివ్

పటాన్‌చెరుటౌన్: పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం 14 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు చేయగా, అందులో అందరికీ నెగటివ్ వచ్చిందని టెస్టుల నిర్వాహకుడు మనోహర్ తెలిపారు. అదేవిధంగా ఆర్టీపీసీఆర్ టెస్టులు 12 మందికి చేసినట్లు చెప్పారు.

న్యూస్‌రీల్

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

పుల్‌కల్(అందోల్): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వనజాత కేంద్రం నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం పుల్‌కల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెటింగ్ శాఖ అధికారి జయశ్రీ, పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ సురేశ్‌తో కలిసి సందర్శించారు. ఐకేపీ ఆధ్వర్యంలో పుల్‌కల్‌లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఫిర్యాదు రావడంతో పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రం నిర్వాకులదేనని హెచ్చరించారు. నిర్వాహకులపై రైతులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఎంఈఓ కార్యాలయ సందర్శన



డీఈఓకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంఈఓ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలోని మండల విద్యాధికారి కార్యాలయాన్ని జిల్లా విద్యాధికారి వేంకటేశ్వర్లు శుక్రవారం సందర్శించారు. ఆయనను సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. పలు విషయాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి జెమినికుమారి పాల్గొన్నారు.

15న జాబ్ మేళా

సంగారెడ్డి టౌన్: జిల్లాలోని నిరుద్యోగులకు ఈనెల 15వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వందన శుక్రవారం తెలిపారు. వందే భారత్ ట్రైన్‌లో వంద ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని పదో తరగతి నుంచి డిగ్రీ వరకు ఉత్తీర్ణత పొందిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి విద్యా సర్టిఫికెట్లతో జిల్లా కార్యాలయంలో సంప్రదించాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి

- పేస్కేల్ అమలుచేయాలి
- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్



మాట్లాడుతున్న టీపీటీఎఫ్ నాయకుడు

కొండాపూర్(సంగారెడ్డి): జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించి, వేతన స్కేళ్లను అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంగారెడ్డిలోని నూతన కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. జేపీఎస్‌లను క్రమబద్ధీకరించకుండా, వేతన స్కేళ్లను అమలు చేయకుండా తాత్సారం చేయడం సబబు కాదన్నారు. శాంతియుతంగా సమ్మె చేస్తుంటూ వారిని భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ సీనియర్ నాయకుడు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, కంరొద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎకనామిక్స్ పరీక్ష

కొండాపూర్(సంగారెడ్డి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఓపెన్ స్కూల్‌కు సంబంధించి శనివారం ఇంటర్మీడియట్ అభ్యాసకులకు ఎకనామిక్స్ పరీక్ష ఉంటుందని జిల్లా విద్యాధికారి వేంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందన్నారు. అభ్యాసకులు పరీక్ష సమయం కంటే గంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

వర్షాలు పడక పోతే..



- వేసవిలో అకాల వర్షాలు
- కాంటింజెంట్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్న ఏరువాక శాస్త్రవేత్తలు

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: వాతావరణ మార్పుల కారణంగా ఈ వేసవిలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. రోజుల తరబడి వానపడుతుండటంతో ఇది వేసవి కాలమా? వానా కాలమా? అన్న సందేహం కలుగుతోంది. అలాగే మారో 20 రోజుల్లో ప్రారంభం కానున్న వర్షాకాలంలో సకాలంలో వానలు పడకపోతే పంటల పరిస్థితి ఏంటి? దీనిపై వ్యవసాయశాఖ దృష్టి సారించింది. అలాంటి కరువు పరిస్థితులు ఏర్పడితే చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను కూడా సిద్ధం చేస్తోంది. ఏటా జూన్ రెండో వారం తర్వాత వర్షాలు కురుస్తుంటాయి. ఒకవేళ జూలై 15 వరకు కూడా వర్షాలు పడకపోతే ఎలాంటి పంటలు వేసుకోవాలి, జూలై నెలాఖరులోగా కూడా వర్షాలు కురియకపోతే రైతులు ఏఏ పంటలు సాగు చేసుకోవాలి, ఆగస్టు 15 దాటినప్పటికీ వర్షాలు రానిపక్షంలో వానాకాలం పంటల ప్రణాళికపై కసరత్తు చేస్తున్నారు.

ఏరువాక శాస్త్రవేత్తలతో కలిసి..

- జిల్లాలో వానాకాలం సీజనులో 7.26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది.
- గత ఏడాది కంటే సుమారు 13 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం పెరుగుతుందని భావిస్తోంది. ఈ మేరకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసింది.
- ఇదంతా వర్షాలు సకాలంలో కురిస్తే అమలు చేయాల్సిన ప్రణాళిక. ఆగస్టు 15 వరకు కూడా వర్షాలు కురియకపోతే పంటలు మార్చాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఏరువాక శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

తక్కువ కాలంలో చేతికందే పంటలు

- జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడితే తక్కువ పంట కాలం ఉన్న పంటలను రైతులు సాగు చేసుకునేలా ప్రణాళికను తయారు చేస్తున్నారు.
- పత్తి, వరికి ప్రత్యామ్నాయంగా 60 నుంచి 70 రోజుల్లో చేతికందే స్వల్పకాలిక కంది, పెసర వంటి పంటలు వేసుకోవాల్సి ఉంటుందని ఏరువాక శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.
- సాలుకు మొక్కకు మధ్య దూరం తగ్గించి ఇలాంటి పంటలు సాగు చేస్తే కొంత మేరకు దిగుబడి పెరిగి రైతులకు మేలు జరిగుతుందని చెబుతున్నారు.
- అలాగే సోయా పంటను కూడా సాగు చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా వరిని సాగు చేయాల్సి వస్తే వెదజల్లే పద్ధతిలో నాటుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

ప్రత్యామ్నాయ ప్రణాళిక తయారు చేశాం

సకాలంలో అవసరం మేరకు వర్షాలు కురియని పక్షంలో ఎలాంటి పంటలు సాగుచేయాలనే దానిపై కాంటింజెంట్ యాక్షన్ ప్లాన్ తయారు చేశాము. ఆగస్టు 15 వరకు కూడా వర్షాలు కురియకపోతే రెగ్యూలర్‌గా వేసుకునే పంటలు కాకుండా, తక్కువ కాలంలో చేతికందే పంటలు సాగు చేయాల్సి ఉంటుంది. దీనిపై ఇప్పటికే మెదక్ జిల్లా వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ప్రణాళికను తయారు చేశాం. ఇక్కడ కూడా అలాంటి ప్రణాళికను సిద్ధం చేస్తున్నాము.

– స్పందన, ఏరువాక శాస్త్రవేత్త

సప్లిమెంటరీలో అవకాశం కల్పించాలి



మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఎస్ఎఫ్ఐ వినతి

కొండాపూర్(సంగారెడ్డి): జహీరాబాద్‌లోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల యాజామాన్యం నిర్లక్ష్యం కారణంగా పదో తరగతి పరీక్షలు రాయని విద్యార్థులకు సప్లిమెంటరీలో అవకాశం కల్పించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఈమేరకు హైదరాబాద్‌లో విద్యాశాఖ సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ అనుమతి లేకున్నా జహీరాబాద్‌లోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల యాజామాన్యం అడ్మిషన్ తీసుకొని విద్యా సంవత్సరాన్ని కొనసాగించారన్నారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ విద్యార్థులు నష్టపోకుండా వారికి టెన్త్ బోర్డ్, విద్యాశాఖ అధికారుల తో మాట్లాడి సప్లిమెంటరీలో పరీక్షలు రాసే విధంగా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేశ్, విద్యార్థులు రాహుల్, దినేష్, ముజాహిద్, సాయికుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు తప్పని తిప్పలు

- ఒకే బెడ్‌పై ఇద్దరికి చికిత్స
- రోగుల రద్దీ పెరగడంతో ఒకే బెడ్‌పై గ్లూకోజ్ ఇచ్చామన్న ఇన్‌చార్జి



ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులకు సెలైన్ పెట్టిన దృశ్యం

పటాన్‌చెరు టౌన్: కలెక్టర్ హెచ్చరించినా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు తిప్పలు తప్పడం లేదు. పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి రోగుల తాకిడి పెరిగింది. వచ్చే రోగులకు సరైన వైద్యం అందడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రిలో వంద పడకలు ఏర్పాటు చేశారు. ఆయా విభాగాలకు కొన్ని కేటాయించడంతో వచ్చే రోగులకు ఉన్న బెడ్‌లు సరిపోవడం లేదు. దీంతో ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులకు చికిత్స చేస్తున్నారు. ఈ విషయంపై రోగుల కుటుంబ సభ్యులు ఒకే బెడ్‌పై ఇద్దరికి చికిత్స ఎలా చేస్తారని నిలదీస్తున్నా సిబ్బంది బెడ్‌లు లేవని చెబుతూ వస్తున్నారు. ఈ విషయంపై ఆస్పత్రి ఇన్‌చార్జి వివరణ కోరగా రోగుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఒకే బెడ్‌పై ఇద్దరికి గ్లూకోజ్ ఇచ్చామన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



వినతి పత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బకాయి వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం డీఆర్‌డీఓ శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సంగారెడ్డి జిల్లాలో నిరుపేద కూలీలు ఉపాధి హామీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు నాలుగు నెలల నుంచి ఉపాధి కూలీ ఇవ్వకపోవడంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు 15 రోజుల్లోపు ఉపాధి హామీ బకాయి ఇవ్వాలని చట్టం చెబుతున్నా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే వారికి బకాయి చెల్లించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, సుజాత, అమృతమ్మ, నరసింహులు, నసీమా బేగం, అంజమ్మ, అంజయ్య, మాన్‌సింగ్, సోనీ బాయి, శాలిని తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి చర్యలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

జిన్నారం(పటాన్‌చెరు): అన్ని గ్రామాల్లో దేవాలయాలను అభివృద్ధి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారం మండలంలోని ఊట్ల గ్రామంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడారు. స్వామివారి కృపతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవం.. వేణుగోపాలుని రథోత్సవం

- వర్గల్ వేణుగోపాలుని విమాన రథోత్సవంలో భక్తజన సందోహం





వర్గల్(గజ్వేల్): వర్గల్ వేణుగోపాలస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. శుక్రవారం ఉదయం విమాన రథంపై రుక్మిణి, సత్యభామ సమేత స్వామివారు ఊరేగారు. నేత్రపర్వంగా సాగుతున్న రథోత్సవాన్ని భక్తులు బంగ్లాలు, మిద్దెలెక్కి వీక్షించారు. బోనాలు, డోలు, డప్పు కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందే స్వామివారిని రాష్ట్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ బాలమల్లుయాదవ్ భక్తుల కోసం అంబలి కేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టేకులపల్లి రాంరెడ్డి, పొద్దుటూరి రాజులు, సర్పంచ్ గోపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీది రాజకీయ మార్చ్

- యువతను తప్పుదోవ పట్టించడానికే బండి వ్యాఖ్యలు
- కేంద్రం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చింది?
- ముందు నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి
- రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్




మాట్లాడుతున్న చింతా ప్రభాకర్, పక్కన క్రాంతి కిరణ్

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డిలో నిర్వహించిన బీజేపీ నిర్వహించిన మార్చ్ నిరుద్యోగ మార్చ్‌లా లేదని కేవలం బీజేపీ రాజకీయ మార్చ్‌గా కనిపించిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు మండిపడ్డారు. నిరుద్యోగ మార్చ్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో నేతలందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రం సంగారెడ్డిలో బీజేపీ నిర్వహించిన మార్చ్‌పై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. బండి సంజయ్ మాటలు కేవలం నిరుద్యోగులను అయోమయానికి గురిచేసే విధంగా ఉన్నాయని, ఆయన మాటల్లో ఎలాంటి పసలేదన్నారు. అనంతరం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ మాట్లాడారు. రాజకీయ లబ్ధి కోసమే బండి సంజయ్ యువతను తప్పుదోవ పట్టించేందుకు పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇన్నాళ్లు బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో ముందుగా సమాధానం చెప్పి ఎన్ని మార్చ్‌లైన నిర్వహించుకోవాలన్నారు. కేసీఆర్ నోటిఫికేషన్ వేసి దాదాపు రెండు లక్షల వరకు ఉద్యోగ ప్రక్రియను చేపడితే యువత అంతా కేసీఆర్ వైపే ఉంటారనే అభద్రతా భావంతో వారిని తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. బండి సంజయ్ అధ్యక్షుడు అయినప్పటి నుంచి ఎక్కడ మాట్లాడిన పొంతన లేనిమాటలు, అవాస్తవాలు చెబుతూ నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును తిట్టడానికే సభల్లో పాల్గొంటున్నారని విమర్శించారు. ఇకపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. దేశంలో నిరుద్యోగులంతా బీజేపీ నాటకాలను గమనిస్తున్నారన్నారు. మీడియాలో హైలెట్ కావడానికి రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారని, ప్రజలకు న్యాయం చేసేందుకు వారు సిద్ధంగా లేరన్నారు. సమావేశంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంహెచ్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీహరి, నర్సింహులు, శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీదర్ బాద్‌షా ఎవరో?

- మంత్రి ప్రభు చౌహాన్ గెలిచేనా?
- రాజశేఖర్ పాటిల్ వరుస విజయాలు నిలుపుకోగలరా?
- బస్వకళ్యాణ్ ఓటర్లు ఎటో
- ఈశ్వర్ ఖండ్రేకు గెలుపు బావుటా నల్లేరుపై నడకేనా?
- బండెప్ప, రహీంఖాన్ గట్టెక్కుతారా?



జహీరాబాద్: జహీరాబాద్ పక్కనే ఉన్న కర్ణాటకలోని బీదర్ జిల్లా ఓటర్లు ఎవరికి పట్టం కట్టనున్నారో నేడు తేలనుంది. ఈనెల 10వ తేదీన కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. 13వ తేదీన ఓట్ల లెక్కింపు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలంతా గెలుపు విషయంలో ధీమాతో ఉన్నారు. ప్రత్యర్థులు కూడా గెలుపు పట్ల ధీమాతో ఉన్నారు. ఔరాద్ అసెంబ్లీ నుంచి తిరిగి పోటీ చేస్తున్న పశు సంవర్ధక శాఖ మంత్రి ప్రభు చౌహాన్ తిరిగి గెలవడంతో పాటు మంత్రి పదవి దక్కుతుందనే ఆశతో ఉన్నారు. అతడిపై పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిగా భీంసేన్ రావ్ సింధే సైతం గెలుపు తనదేనని భావిస్తున్నారు. బాల్కి అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే ఈశ్వర్ ఖండ్రె నాలుగో పర్యాయం గెలుపుపై ధీమాతో ఉన్నారు. గత ఐదు పర్యాయాలు ఓటమి చెందుతూ వస్తున్న ప్రకాశ్ ఖండ్రె ఈసారి గెలుపు తథ్యమంటున్నారు. ఇక్కడ పోరు ముఖాముఖీ సాగింది. ఇక బీదర్ దక్షిణ నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన బండెప్ప కాశీంపూర్ ఈసారి కూడా విజయ ఢంకా మోగిస్తానని ఆశలు పెట్టుకున్నారు. బీజేపీ నుంచి పోటీ చేస్తున్న శైలేంద్ర బెల్దాడె సైతం విజయం పట్ల ధీమాతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేస్తున్న మాజీ ఎమ్మెల్యే అశోక్ ఖేణి కూడా విజయం ఖాయమంటున్నారు. బీదర్ ఉత్తర అసెంబ్లీకి జరిగిన ఎన్నిక ఫలితంపై జిల్లా ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఇక్కడ అనూహ్యంగా జేడీఎస్ అభ్యర్థిగా పోటీచేసిన సూర్యకాంత్ నాగ్ మర్పల్లి గెలుస్తానని ఆశగా ఉన్నారు. ఇతడు గతంలో బీజేపీ తరపున రెండు పర్యాయాలు పోటీచేసి ఓటమిపాలయ్యారు. ఈసారి టిక్కెట్ రాక పోవడంతో జేడీఎస్ తరపున పోటీ చేశారు. కాంగ్రెస్ తరపున పోటీచేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే రహీంఖాన్ సైతం గెలుపుపై ఎంతో ధీమా గా ఉన్నారు. బీజేపీ తరపున పోటీ చేస్తున్న ఈశ్వర్ సింగ్ ఠాకూర్ గెలుస్తా అని గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇక్కడ కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థిగా శశి అటిల్ పోటీకి దిగారు. బస్వకళ్యాణ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న మాజీ సీఎం ధరంసింగ్ కుమారుడు విజయ్ సింగ్ విజయం తనదేనంటున్నారు. ప్రస్తుతం ఈ స్థానం బీజేపీ చేతిలో ఉంది. బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శరణు సల్గార తిరిగి పోటీకి దిగారు. గెలుస్తాననే నమ్మకంతో ఉన్నారు. ఓటర్లు ఎవరికి మొగ్గు చూపారనే విషయం నేడు తేలనుంది.

క్లుప్తంగా

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్‌: డ్రంకెన్‌ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్‌ సీఐ ప్రవీణ్‌ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బుధ, గురువారల్లో నిర్వహించిన డ్రంకన్‌ డ్రైవ్‌లో 10 మంది పట్టుబడగా, వారిని శుక్రవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపరిచారు. జడ్జి 10 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించారు.

వైన్స్‌లో చోరీ

పటాన్‌చెరు టౌన్‌: వైన్స్‌షాపులో రూ. 18 వేలు నగదు, నాలుగు మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లారు. బీడీఎల్‌ పోలీసుల కథనం ప్రకారం..భానూర్‌లోని పద్మావతి వెంకటేశ్వర వైన్స్‌షాప్‌ను గురువారం రాత్రి మూసివేసి నిర్వాహకులు ఇంటికి వెళ్లారు. శుక్రవారం ఉదయం వచ్చి చూసేసరికి పై కప్పుల రేకులు విప్పి గుర్తుతెలియని వ్యక్తులులోనికి ప్రవేశించినట్టు గుర్తించారు. దీంతో వైన్స్‌లో చెక్‌ చేయగా, రూ.18 వేల నగదు, 4 మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లినట్టు గుర్తించి పోలీసులకు వైన్స్‌ నిర్వాహకుడు వినోద్‌ కుమార్‌ ఫిర్యాదు చేశాడు.

వ్యక్తి అదృశ్యం


ప్రవీణ్‌కుమార్‌(ఫైల్‌)

ఝరాసంగం(జహీరాబాద్‌): స్నేహితులను కలిసి వస్తానని వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం..మండల పరిధిలోని బర్దీపూర్‌ గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్‌ జహీరాబాద్‌లో మొబైల్‌ వర్కర్‌గా పని చేస్తున్నాడు. స్నేహితులను కలిసి వస్తానని ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఎంతకూ తిరిగి రాలేదు. దీంతో ప్రవీణ్‌ సోదరుడు నరహరి ఝరాసంగం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి...


వెంకటేశం మృతదేహం

పటాన్‌చెరుటౌన్‌: చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. పటాన్‌చెరు ఏఎస్‌ఐ బజ్జునాయక్‌ తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన వెంకటేశం(50) చేపలు పట్టేందుకు గ్రామ శివారులోని చిన్నబండ చెరువుకు గురువారం సాయంత్రం వెళ్లాడు. నీటిలో దిగగా, వల చుట్టుకొని ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోయాడు. వెంకటేశం తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతున్న క్రమంలో శుక్రవారం ఉదయం చెరువులో వెంకటేశం మృతదేహం నీటిపై తేలి కనిపించింది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైవర్‌ నిర్లక్ష్యం.. దంపతుల దుర్మరణం

- బైక్‌ను ఢీకొట్టిన డీసీఎం
- అక్కడికక్కడే మృతి.. రవీందర్‌నాయక్‌ హెచ్‌ఎం

నర్సాపూర్‌ రూరల్‌: బైక్‌, డీసీఎం ఢీకొన్న ఘటనలో దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. నర్సాపూర్‌ ఎస్‌ఐ శివకుమార్‌ తెలిపిన వివరాల ప్రకారం .. శివంపేట మండలం పిల్లుట్ల ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వర్తించే సునావత్‌ రవీందర్‌ నాయక్‌ (38) భార్య అమృత (30) బైక్‌పై స్వగ్రామమైన చిలప్‌చేడ్‌ మండలం రహీంగూడ తండా నుంచి నర్సాపూర్‌లోని అద్దె ఇంటికి శుక్రవారం బయలుదేరారు. మెదక్‌–నర్సాపూర్‌ రహదారిలోని రెడ్డిపల్లి సమీపంలోకి వీరు బైక్‌ వస్తుండగా, ఎదురుగా వచ్చిన డీసీఎం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలు ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న నర్సాపూర్‌ ఎస్‌ఐ తన సిబ్బందితో సంఘటనస్థలానికి వెళ్లారు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్‌ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డీసీఎం డ్రైవర్‌ సయ్యద్‌ రియాద్‌ అజాగ్రత్తగా రాంగ్‌ రూట్‌లో డ్రైవింగ్‌ చేయడంతోనే బైక్‌పై ప్రయాణిస్తున్న రవీందర్‌, అమృత మృతి చెందారని ఎస్‌ఐ శివకుమార్‌ తెలిపారు.


దంపతులు రవీందర్‌–అమృత (ఫైల్‌)

అనాథలైన ఇద్దరు చిన్నారులు

రవీందర్‌–అమృత దంపతులకు ఇద్దరు పిల్లలు. కూతురు సాయిప్రియ, కుమారుడు సోను ఉన్నారు. నర్సాపూర్‌లోని ఓ పాఠశాలలో సాయిప్రియ ఐదోతరగతి , సోను మూడతరగతి పూర్తి చేశారు. ఒకేసారి తల్లిదండ్రులిద్దరూ మృతి చెందడంతో వారు అనాథలయ్యారు.

డ్రైవర్‌ను శిక్షించాలని రాస్తారోకో

నర్సాపూర్‌: దంపతుల మృతికి కారణమైన డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్‌ చేస్తూ శుక్రవారం ఎస్‌బీఐ చౌరస్తా వద్ద రాస్తారోకో చేశారు. మున్సిపల్‌ చైర్మన్‌ మురళీయాదవ్‌ రాస్తారోకోలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు ధన్‌సింగ్‌, చెన్నా, చందర్‌ తదితరులు మాట్లాడుతూ డ్రైవర్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.


రోదిస్తున్న పిల్లలను ఓదారుస్తున్న బంధువులు

బైపాస్‌ సర్జరీతో బతికినా...


కారులోనే బాపయ్య మృతదేహం

తూప్రాన్‌: బైపాస్‌ సర్జరీ నుంచి బతికిన వ్యక్తిని రోడ్డు ప్రమాదంలో రూపంలో మృత్యువు కబళించింది. పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్‌ జిల్లా దూదిగాంకు చెందిన చాకలి పడిగెల బాపయ్య(64) గత నెల 28న సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్‌ఆస్పత్రిలో బైపాస్‌ సర్జరీ చేయించుకున్నాడు. ఈ నెల 6వ తేదీన డిశ్చార్జి తర్వాత స్వగ్రామానికి వెళ్లాడు. కుట్లు విప్పించుకోవడానికి స్వగ్రామం నుంచి కారులో శుక్రవారం సికింద్రాబాద్‌కు పయనమయ్యాడు. తూప్రాన్‌ మండలం రావెల్లి గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌ను కారు అతివేగంగా ఢీకొంది.ముందు సీట్లో కూర్చున్న బాప య్యకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.

ఉమ్మడి జిల్లాలో వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. ఒక చోట దంపతులు మృతి చెందగా, మరోచోట భర్త చనిపోగా, భార్యకు గాయాలయ్యాయి. ఇంకో చోట గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.

చికిత్స కోసం వెళుతుండగా...

రాయికోడ్‌ (అందోల్‌): జహీరాబాద్‌ మండలం అనేగుంట గ్రామానికి చెందిన ఎర్ర సురేందర్‌ (34)కు ఇటీవల పచ్చ కామెర్లు సోకాయి. రాయికోడ్‌ మండలం కూసునూర్‌లో వైద్యం చేయించుకునేందుకు శుక్రవారం తన భార్య సునీతతో కలిసి బైక్‌పై బయలుదేరాడు. చిమ్నాపూర్‌ గ్రామ సరిహద్దులోకి రాగానే, బైక్‌ అదుపు తప్పి సురేందర్‌ కింద పడిపోయాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమీపంలోని ఫస్ట్‌ ఎయిడ్‌ కేంద్రానికి తీసుకెళ్లారు. ఆ సమయంలో తనకు ఊపిరి ఆడటం లేదని భార్యతో చెప్పాడు. కాసేపటికే సురేందర్‌ మృతి చెందాడు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఏడుకొండలు తెలిపారు.


సురేందర్‌ మృతదేహం

రోడ్డు దాటుతుండగా...

జహీరాబాద్‌ టౌన్‌: పట్టణంలోని బైపాస్‌ రోడ్డులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. జహీరాబాద్‌ రూరల్‌ పోలీసుల కథనం ప్రకారం.. బైపాస్‌ రోడ్డులో రంజోల్‌–హుగ్గెల్లి శివారులోని కల్వరీ టెంపుల్‌ వద్ద ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన వయసు 60 సంవత్సరాలు ఉంటుంది. మృతదేహాన్ని పోలీసులు జహీరాబాద్‌ ఏరియా ఆస్పత్రికి తరలించారు. జహీరాబాద్‌ రూరల్‌ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

అదుపు తప్పిన బైక్‌

భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు


రమేష్‌(ఫైల్‌)

పటాన్‌చెరుటౌన్‌: బైక్‌ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో భర్త మృతి చెందగా, భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. పటాన్‌చెరు పోలీసుల కథనం ప్రకారం..కామారెడ్డి జిల్లాకు చెందిన రమేష్‌ బతుకు దెరువుకు నగరానికి వలసవచ్చాడు. రామంతపూర్‌లో నివాసముంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. గురువారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో ఉండే బంధువుల ఇంటికి రమేష్‌ తన భార్య మౌనిక మూడేళ్ల కూతురు జశ్వికతో కలిసి బైక్‌ పై వచ్చాడు. రాత్రి ఇస్నాపూర్‌ నుంచి సిటీ వెళుతుండగా, పటాన్‌చెరులోని జీకే ఫెన్నర్‌ పరిశ్రమ సమీపంలోకి రాగానే జాతీయ రహదారిపై రాగానే పశువు అడ్డురావడంతో బైక్‌ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో రమేష్‌(33) అక్కడికక్కడే మృతి చెందగా, భార్య మౌనికకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బీరంగూడలోని ప్రైవేట్‌ ఆస్పత్రికి తరలించారు. స్వల్ప గాయాలతో జశ్విక బయటపడింది. రమేష్‌ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పాముకాటు నుంచి కోలుకున్న చిన్నారి



ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అవుతున్న పాపతో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది

కాపాడిన జీజీహెచ్‌ వైద్యులు

సిద్దిపేటకమాన్‌: పాముకాటుకు గురై కొన ఊపిరితో ఉన్న ఓ చిన్నారికి సిద్దిపేట ప్రభుత్వ మెడికల్‌ కళాశాల అనుబంధ జనరల్‌ ఆస్పత్రి వైద్యులు ప్రాణం పోశారు. 12 రోజులు కంటికి రెప్పలా కాపాడారు. వివరాల్లోకి వెళితే... తొగుట మండలం జప్తిలింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నీల రాములు కుమార్తె సారిక ఈ నెల 1వతేదీన ఇంటి వద్ద ఆడుకుంటుండగా కట్లపాము కాటువేసింది. కాసేపటి తర్వాత గమనించిన తల్లిదండ్రులు సారికను సిద్దిపేట ప్రభుత్వ జనరల్‌ ఆస్పత్రికి తరలిస్తుండగా, అపస్మారక స్థితికి చేరుకుంది. పిడియాట్రిక్‌ విభాగ హెచ్‌ఓడీ వైద్యుడు సురేష్‌బాబు ఐసీయూకు తరలించి పాపకు చికిత్స మొదలుపెట్టారు. వారంరోజులపాటు ఐసీయూలో వెంటిలేటర్‌పైనే ఉంచి చికిత్స అందించారు. చిన్నారి సారిక పూర్తిగా కోలుకున్నాక శుక్రవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్‌ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్‌ సురేష్‌బాబు మాట్లాడుతూ సారిక ఆస్పత్రికి తీసుకొచ్చినప్పుడు న్యూరోటాక్సిక్‌ దశలో ఉందని, బ్రెయిన్‌తో పాటు నరాలన్నీ దాదాపు చచ్చుబడిపోయాయన్నారు. ఏడు రోజులు ఐసీయూలో క్లినికల్‌ చికిత్స అందించాక కోలుకుందన్నారు. సారికకు వైద్య చికిత్స అందించిన బృందం సభ్యులు వైద్యులు గ్రీష్మ, రవి, వేణు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. సారిక ప్రాణాలు కాపాడిన వైద్యులను మంత్రి హరీశ్‌రావు అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్‌ ఆస్పత్రిని కార్పొరేట్‌ ఆస్పత్రికి దీటుగా తీర్చిదిద్ది సకల సౌకర్యాలు కల్పించామన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రభుత్వ ఆస్పత్రి పేరును నిలబెట్టాలన్నారు.

చికిత్స పొందుతున్న ముగ్గురి మృతి

ఆత్మహత్యకు యత్నించిన ఒకరు, జ్వరంతో ఆస్పత్రి లో చేరిన మరొకరు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీటెక్‌ విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందారు.

జ్వరంతో ఆస్పత్రిలో చేరి....


సుమలత(ఫైల్‌)

గజ్వేల్‌రూరల్‌: జ్వరంతో ఆస్పత్రిలో చేరిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. గజ్వేల్‌ మండలం అహ్మదీపూర్‌ గ్రామానికి చెందిన సుమలత(23) జ్వరంతో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులు గజ్వేల్‌లోని డాక్టర్‌ నాగమున్నెయ్య ఆస్పత్రికి గురువారం సాయంత్రం తీసుకొచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ సుమలత శుక్రవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆస్పతి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే సుమలత మృతి చెందిందని, తమకు న్యాయం చేయాలని డిమాండ్‌ చేశారు. విషయం గజ్వేల్‌ ఏఎంసీ చైర్మన్‌ మాదాసు శ్రీనివాస్‌ అక్కడికి చేరుకొని న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

యాసిడ్‌ తాగి...


మౌలానా మృతదేహం

పటాన్‌చెరు టౌన్‌: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు. ఏఎస్‌ఐ సురేందర్‌రెడ్డి కథనం ప్రకారం..పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన మౌలానా (65) కొద్ది రోజులుగా అధిక బరువు, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి మౌలానా బాత్‌రూమ్‌కు వెళ్లి యాసిడ్‌ తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు మౌలానాను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడి సోదరుడు యాకూబ్‌ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీటెక్‌ విద్యార్థి...


నవీన్‌ మృతదేహం

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామానికి చెందిన వినోద్‌(20) బీటెక్‌ చదువుతున్నాడు. ఈనెల 11న నవీన్‌ గుమ్మడిదల నుంచి బొంతపల్లికి బైక్‌పై బయలు దేరాడు. టోల్‌గేట్‌ సమీపంలో వేగంగా బైక్‌పై వెళ్తున్న నవీన్‌ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. నవీన్‌ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ విజయకృష్ణ తెలిపారు.

నేటి నుంచి ఆర్టీసీ సిటీ బస్సు రూట్లు మార్పు

రాయదుర్గం: ఆర్టీసీ బస్సు రూట్లు మారాయి. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో శిల్పా లేఅవుట్‌ ఫేజ్‌–2 ఫ్లైఓవర్‌ నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో గచ్చిబౌలి జంక్షన్‌ నుంచి కొండాపూర్‌ రోడ్డును 90 రోజులపాటు మూసివేస్తున్న నేపథ్యంలో ఈ మార్పులకు ఆర్టీసీ సంస్థ శ్రీకారం చుట్టింది. ఈ నెల 13వ తేదీ నుంచి ఆగస్టు 10 వ తేదీ వరకు ఈ మార్పు అమలులో ఉంటాయి.

- రూట్‌ నంబర్‌ 216కె/ఎల్‌ బస్సును లింగంపల్లి నుంచి మెహిదీపట్నం వెళ్ళే బస్సు... రాడిసన్‌ హోటల్‌ ఎక్స్‌రోడ్డు నుంచి మీనాక్షి టవర్స్‌, ఐకియా, బయోడైవర్సిటీ ఎక్స్‌ రోడ్డు రూట్‌ ద్వారా రాకపోకలు జరుగుతాయి.
- రూట్‌ నంబర్‌ 221 బస్సు మియాపూర్‌ మెట్రో స్టేషన్‌ నుంచి మంచిరేవుల బస్సును... రాడిసన్‌ హోటల్‌, డీఎల్‌ఎఫ్‌, ట్రిపుల్‌ఐటీ క్రాస్‌ రోడ్స్‌ నుంచి గచ్చిబౌలి వరకు రాకపోకలు జరుగుతాయి.
- రూట్‌ నంబర్‌ 10 హెచ్‌డబ్ల్యూ బస్సు సికింద్రాబాద్‌ నుంచి వేవ్‌రాక్‌.. బస్సును రాడిసన్‌ హోటల్‌, డీఎల్‌ఎఫ్‌, ట్రిపుల్‌ఐటీ క్రాస్‌ రోడ్స్‌, విప్రో సర్కిల్‌ మీదుగా రాకపోకలు చేస్తాయి.
- ఈ రూట్‌ మార్పులను 90 రోజులపాటు అమలు చేస్తామని, ప్రయాణికులు గమనించాలని హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీ ఆర్టీసీ డిపో మేనేజర్‌ శ్రీనివాస్‌ శుక్రవారం తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్‌ నిజాయతీ


యశోదకు నగలను అప్పగిస్తున్న మెదక్‌ ఆర్టీసీ డీఎం రవిచంద్ర

రేగోడ్‌(మెదక్‌): ఎనిమిది తులాల బంగారం, 13 తులాల వెండి ఆభరణాలు ఉన్న బ్యాగును ప్రయాణికురాలు మరిచిపోయింది. మెదక్‌ ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ ఆ బ్యాగును గమనించి డిపో మేనేజర్‌కు అందజేశాడు. చివరకు అది బాధితురాలకు అందింది. వివరాల్లోకి వెళితే.. మెదక్‌ ఆర్టీసీ బస్సు డిపో నుంచి ఉదయం, సాయంత్రం రేగోడ్‌ వరకు బస్సు సర్వీసు నడుపుతున్నారు. టేక్మాల్‌ మండలం తంప్లూర్‌ గ్రామానికి చెందిన యశోద కొత్వాన్‌పల్లిలోని సోదరుడి ఇంటికి గత బుధవారం వచ్చింది. తిమ్మాపూర్‌లో ఈనెల 11న పెళ్లికి ఆమె వెళ్లింది. శుక్రవారం మెదక్‌ బస్సు డిపోలో ఇంటికి వెళ్దామని పెద్దశంకరంపేటలో దిగింది. ఆ తర్వాత వేరే బస్సులో టేక్మాల్‌కు వెళ్లి నగల బ్యాగుకోసం చూడగా కనిపించలేదు. దీంతో బాధితురాలు లబోదిబోమంది. తన బస్సు బ్యాగు ఉన్న విషయాన్ని గమనించిన డ్రైవర్‌ షాదుల్లా మెదక్‌ డీఎం రవిచంద్రకు అప్పగించారు. బాధితురాలు యశోద డిపోనకు వెళ్లి విషయం చెప్పగా, వివరాలు తెలుసుకున్న అనంతరం బాధితురాలికి డీఎం రవిచంద్ర నగలను అప్పగించారు. నిజాయతీ చాటుకున్న బస్సు డ్రైవర్‌ షాదుల్లాను డీఎం, సిబ్బంది అభినందించారు.

వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య

భార్యతో గొడవ పడి భర్త, కట్నం వేధింపులు భరించలేక ఓ వివాహిత, జీవితంపై విరక్తి చెంది ఓ మహిళ ఇలా వేర్వేరు చోట్ల ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు.

కట్నం వేధింపులు భరించలేక...


మమత మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

హత్నూర(సంగారెడ్డి): హత్నూర ఎస్‌ఐ లక్ష్మారెడ్డి కథనం ప్రకారం... చౌటకూరు మండలం చక్రియాల గ్రామానికి చెందిన మన్నె సుక్కమ్మ– సత్యనారాయణ దంపతులకు ముగ్గురు కూతుళ్లు. 2017లో చిన్న కూతురు మమత(23) వివాహం హత్నూరకు చెందిన ప్రవీణ్‌తో జరిగింది. పెళ్లి సమయంలో కట్నం కింద ఆరు తులాల బంగారం, 40 తులాల వెండి కడియాలు, 20 తులాల వెండి కాళ్ల గొలుసులు ఇచ్చారని మృతురాలి బంధువులు తెలిపారు. అయితే అదనంగా మరో రెండు తులాల బంగారం ఇవ్వాలని కొద్దిరోజులుగా మమతతో ప్రవీణ్‌ గొడవ పడుతున్నాడు. దీంతో శుక్రవారం మమత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కట్నం కోసం వేధిస్తున్నాడంటూ మృతురాలి తల్లి సుక్కమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. కాగా, మృతురాలికి ముగ్గురు కుమారులు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్‌ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని జిన్నారం సీఐ వేణుకుమార్‌ పరిశీలించారు.

భార్యతో గొడవపడి..

పటాన్‌చెరు టౌన్‌: భార్యతో గొడవపడి ఓ భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. హెడ్‌ కానిస్టేబుల్‌ శ్రీనివాస్‌ కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌కు చెందిన హనుమంతు(34) స్క్రాప్‌ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలం క్రితం హనుమంతు బ్యూటీ పార్లర్‌ పెట్టగా, అందులో నష్టం వచ్చింది. అప్పటి నుంచి హనుమంతు, ఆయన భార్య జయశ్రీ నడుమ తరచు గొడవ జరిగేది. దీంతో మనస్తాపం చెందిన హనుమంతు ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు రాడ్‌కు శుక్రవారం తెల్లవారుజామున చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. హనుమంతును చికిత్స కోసం ఇస్నాపూర్‌లోని ప్రైవేట్‌ ఆస్పత్రికి తీసుకెళ్లి, అక్కడ నుంచి పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రి తీసుకెళ్లగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని వెల్లడించారు సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.


హనుమంతు మృతదేహం

వివాహిత ఆత్మహత్య


శ్రీలత మృతదేహం

మెదక్‌ రూరల్‌: కుటుంబ కలహాలతో వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి గ్రామానికి చెందిన శ్రీలత(28)కు మెదక్‌ మండలం జానకంపల్లి గ్రామానికి చెందిన దివిటి నర్సింలుతో 2016లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. బుధవారం రాత్రి కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెందిన శ్రీలత ఇంట్లో దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు మెదక్‌ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు చెప్పారు. కుటుంబ సమస్యలతోనే తన కూతురు చనిపోయిందని, ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని మృతురాలి తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో విషం కలిపారా ?


నాదులాపూర్‌ చెరువులో తేలిన చేపలు


చనిపోయిన చేపలను గట్టుపై వేసిన మత్స్యకారులు

రెండు రోజుల వ్యవధిలో ఐదు వేల చేపలు మృత్యువాత

జోగిపేట(అందోల్‌): కేవలం రెండురోజుల వ్యవధిలో 5 వేల చేపలు చనిపోవడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ఎవరైనా విషం కలిపారా అంటూ వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అందోల్‌ మండల పరిధిలోని నాదులాపూర్‌ గ్రామ పటేల్‌ చెరువులో గురువారం మధ్యాహ్నం 2వేల చేపలు చనిపోయి నీటిపై తేలాయి. దీంతో మత్స్యకారలు వాటిపై తీసి గట్టున వేశారు. శుక్రవారం ఉదయం కూడా 3వేలకుపైగా చేపలు వరకు చనిపోయి నీటిపై తేలాయి. దీంతో మత్స్యకారులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారులు ఈ ఏడాది 60వేల చేప పిల్లలను వదిలారు. ఒక్కొక్క చేప 2 నుంచి 3 కిలోల వరకు బరువు పెరిగింది. చేపలు చనిపోతున్న విషయం మత్స్యకారులు అధికారులకు చెప్పినా వారు ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. చెరువులోని నీటిని కార్యాలయానికి తీసుకొని రావాలని అధికారులు చెప్పారు. మత్స్యశాఖ గ్రామ అధ్యక్షుడురాజుతో కలిసి మత్స్యకారులు శుక్రవారం సంగారెడ్డికి వెళ్లి అధికారులను కలిశారు.

క్లుప్తంగా

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బుధ, గురువారల్లో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో 10 మంది పట్టుబడగా, వారిని శుక్రవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపరిచారు. జడ్జి 10 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించారు.

వైన్స్‌లో చోరీ

పటాన్‌చెరు టౌన్: వైన్స్‌షాపులో రూ. 18 వేలు నగదు, నాలుగు మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లారు. బీడీఎల్ పోలీసుల కథనం ప్రకారం..భానూర్‌లోని పద్మావతి వెంకటేశ్వర వైన్స్‌షాప్‌ను గురువారం రాత్రి మూసివేసి నిర్వాహకులు ఇంటికి వెళ్లారు. శుక్రవారం ఉదయం వచ్చి చూసేసరికి పై కప్పుల రేకులు విప్పి గుర్తుతెలియని వ్యక్తులులోనికి ప్రవేశించినట్టు గుర్తించారు. దీంతో వైన్స్‌లో చెక్ చేయగా, రూ.18 వేల నగదు, 4 మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు వైన్స్ నిర్వాహకుడు వినోద్ కుమార్ ఫిర్యాదు చేశాడు.

వ్యక్తి అదృశ్యం


ప్రవీణ్‌కుమార్(ఫైల్)

ఝరాసంగం(జహీరాబాద్): స్నేహితులను కలిసి వస్తానని వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం..మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ జహీరాబాద్‌లో మొబైల్ వర్కర్‌గా పని చేస్తేన్నాడు. స్నేహితులను కలిసి వస్తానని ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఎంతకూ తిరిగి రాలేదు. దీంతో ప్రవీణ్ సోదరుడు నరహరి ఝరాసంగం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి...


వెంకటేశం మృతదేహం

పటాన్‌చెరుటౌన్: చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. పటాన్‌చెరు ఏఎస్‌ఐ బజ్జనాయక్ తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన వెంకటేశం(50) చేపలు పట్టేందుకు గ్రామ శివారులోని చిన్నబండ చెరువుకు గురువారం సాయంత్రం వెళ్లాడు. నీటిలో దిగగా, వల చుట్టుకొని ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోయాడు. వెంకటేశం తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతున్న క్రమంలో శుక్రవారం ఉదయం చెరువులో వెంకటేశం మృతదేహం నీటిపై తేలి కనిపించింది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యం.. దంపతుల దుర్మరణం

- బైక్‌ను ఢీకొట్టిన డీసీఎం
- అక్కడికక్కడే మృతి.. రవీందర్‌నాయక్ హెచ్‌ఎం


దంపతులు రవీందర్-అమృత (ఫైల్)


రోదిస్తున్న పిల్లలను ఓదారుస్తున్న బంధువులు

నర్సాపూర్ రూరల్: బైక్, డీసీఎం ఢీకొన్న ఘటనలో దంపతులు అక్కడిక్కడే మృతి చెందారు. నర్సాపూర్ ఎస్‌ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. శివంపేట మండలం పిల్లుట్ల ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వర్తించే నునావత్ రవీందర్ నాయక్ (38) భార్య అమృత (30) బైక్ పై స్వగ్రామమైన చిలప్‌చేడ్ మండలం రహీంగూడ తండా నుంచి నర్సాపూర్‌లోని అద్దె ఇంటికి శుక్రవారం బయలుదేరారు. మెదక్-నర్సాపూర్ రహదారిలోని రెడ్డిపల్లి సమీపంలోకి వీరు బైక్ వస్తుండగా, ఎదురుగా వచ్చిన డీసీఎం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలు ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎస్‌ఐ తన సిబ్బందితో సంఘటనస్థలానికి వెళ్లారు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డీసీఎం డ్రైవర్ సయ్యద్ రియాద్ అజాగ్రత్తగా రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడంతోనే బైక్‌పై ప్రయాణిస్తున్న రవీందర్, అమృత మృతి చెందారని ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు.

అనాథలైన ఇద్దరు చిన్నారులు

రవీందర్-అమృత దంపతులకు ఇద్దరు పిల్లలు. కూతురు సాయిప్రియ, కుమారుడు సోను ఉన్నారు. నర్సాపూర్‌లోని ఓ పాఠశాలలో సాయి ప్రియ ఐదోతరగతి , సోను మూడతరగతి పూర్తి చేశారు. ఒకేసారి తల్లిదండ్రులిద్దరూ మృతి చెందడంతో వారు అనాథలయ్యారు.

డ్రైవర్‌ను శిక్షించాలని రాస్తారోకో

నర్సాపూర్: దంపతుల మృతికి కారణమైన డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్‌బీఐ చౌరస్తా వద్ద రాస్తారోకో చేశారు. మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ రాస్తారోకోలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు ధన్‌సింగ్, చెన్నా, చందర్ తదితరులు మాట్లాడుతూ డ్రైవర్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.

ఉమ్మడి జిల్లాలో వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. ఒక చోట దంపతులు మృతి చెందగా, మరోచోట భర్త చనిపోగా, భార్యకు గాయాలయ్యాయి. ఇంకో చోట గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.

చికిత్స కోసం వెళుతుండగా...


సురేందర్ మృతదేహం

రాయికోడ్ (అందోల్): జహీరాబాద్ మండలం అనేగుంట గ్రామానికి చెందిన ఎర్ర సురేందర్ (34)కు ఇటీవల పచ్చ కామెర్లు సోకాయి. రాయికోడ్ మండలం కుసునూర్‌లో వైద్యం చేయించుకునేందుకు శుక్రవారం తన భార్య సునీతతో కలిసి బైక్‌పై బయలుదేరాడు. చిమ్నాపూర్ గ్రామ సరిహద్దులోకి రాగానే, బైక్ అదుపు తప్పి సురేందర్ కింద పడిపోయాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమీపంలోని ఫస్ట్ ఎయిడ్ కేంద్రానికి తీసుకెళ్లారు. ఆ సమయంలో తనకు ఊపిరి ఆడటం లేదని భార్యతో చెప్పాడు. కాసేపటికే సురేందర్ మృతి చెందాడు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ ఏడుకొండలు తెలిపారు.

రోడ్డు దాటుతుండగా...


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని బైపాస్ రోడ్డులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. జహీరాబాద్ రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. బైపాస్ రోడ్డులో రంజోల్-హుగ్గెల్లి శివారులోని కల్వరీ టెంపుల్ వద్ద ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. ఆయన వయసు 60 సంవత్సరాలు ఉంటుంది. మృతదేహాన్ని పోలీసులు జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. జహీరాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అదుపు తప్పిన బైక్

భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు


రమేష్(ఫైల్)

పటాన్‌చెరుటౌన్: బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో భర్త మృతి చెందగా, భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. పటాన్‌చెరు పోలీసుల కథనం ప్రకారం..కామారెడ్డి జిల్లాకు చెందిన రమేష్ బతుకుదెరువుకు నగరానికి వలసవచ్చాడు. రామంతపూర్‌లో నివాసముంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. గురువారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో ఉండే బంధువుల ఇంటికి రమేష్ తన భార్య మౌనిక మూడేళ్ల కూతురు జెశ్వికతో కలిసి బైక్ పై వచ్చాడు. రాత్రి ఇస్నాపూర్ నుంచి సిటీ వెళుతుండగా, పటాన్‌చెరులోని జేకే ఫెన్నర్ పరిశ్రమ సమీపంలోకి రాగానే జాతీయ రహదారిపై రాగానే పశువు అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో రమేష్(33) అక్కడికక్కడే మృతి చెందగా, భార్య మౌనికకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బీరంగూడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. స్వల్ప గాయాలతో జెశ్విక బయటపడింది. రమేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైపాస్ సర్జరీతో బతికినా...


కారులోనే బాపయ్య మృతదేహం

తూప్రాన్: బైపాస్ సర్జరీ నుంచి బతికిన వ్యక్తిని రోడ్డు ప్రమాదంలో రూపంలో మృత్యువు కబళించింది. పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లా దూదిగాంకు చెందిన చాకలి పడిగెల బాపయ్య(64) గత నెల 28న సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్‌ఆస్పత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకున్నాడు. ఈ నెల 6వ తేదీన డిశ్చార్జి తర్వాత స్వగ్రామానికి వెళ్లాడు. కుట్లు విప్పించుకోవడానికి స్వగ్రామం నుంచి కారులో శుక్రవారం సికింద్రాబాద్‌కు పయనమయ్యాడు. తూప్రాన్ మండలం రావెల్లి గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌ను కారు అతివేగంగా ఢీకొంది.ముందు సీట్లో కూర్చున్న బాప య్యకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.

పాముకాటు నుంచి కోలుకున్న చిన్నారి



ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అవుతున్న పాపతో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది

కాపాడిన జీజీహెచ్ వైద్యులు

సిద్దిపేటకమాన్: పాముకాటుకు గురై కొన ఊపిరితో ఉన్న ఓ చిన్నారికి సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల అనుబంధ జనరల్ ఆస్పత్రి వైద్యులు ప్రాణం పోశారు. 12 రోజులు కంటికి రెప్పలా కాపాడారు. వివరాల్లోకి వెళితే... తొగుట మండలం జప్తిలింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నీల రాములు కుమార్తె సారిక ఈ నెల 1వతేదీన ఇంటి వద్ద ఆడుకుంటుండగా కట్లపాము కాటువేసింది. కాసేపటి తర్వాత గమనించిన తల్లిదండ్రులు సారికను సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలిస్తుండగా, అపస్మారక స్థితికి చేరుకుంది. పిడియాట్రిక్ విభాగ హెచ్‌ఓడీ వైద్యుడు సురేష్‌బాబు ఐసీయూకు తరలించి పాపకు చికిత్స మొదలుపెట్టారు. వారంరోజులపాటు ఐసీయూలో వెంటిలేటర్‌పైనే ఉంచి చికిత్స అందించారు. చిన్నారి సారిక పూర్తిగా కోలుకున్నాక శుక్రవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ సారిక ఆస్పత్రికి తీసుకొచ్చినప్పుడు న్యూరోటాక్సిక్ దశలో ఉందని, బ్రెయిన్‌తో పాటు నరాలన్నీ దాదాపు చచ్చుబడిపోయాయన్నారు. ఏడు రోజులు ఐసీయూలో క్లినికల్ చికిత్స అందించాక కోలుకుందన్నారు. సారికకు వైద్య చికిత్స అందించిన బృందం సభ్యులు వైద్యులు గ్రీష్మ, రవి, వేణు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. సారిక ప్రాణాలు కాపాడిన వైద్యులను మంత్రి హరీశ్‌రావు అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని కార్పొరేట్ ఆస్పత్రికి దీటుగా తీర్చిదిద్ది సకల సౌకర్యాలు కల్పించామన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రభుత్వ ఆస్పత్రి పేరును నిలబెట్టాలన్నారు.

చికిత్స పొందుతున్న ముగ్గురి మృతి

ఆత్మహత్యకు యత్నించిన ఒకరు, జ్వరంతో ఆస్పత్రి లో చేరిన మరొకరు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీటెక్ విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందారు.

జ్వరంతో ఆస్పత్రిలో చేరి....


సుమలత(ఫైల్)

గజ్వేల్‌రూరల్: జ్వరంతో ఆస్పత్రిలో చేరిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన సుమలత(23) జ్వరంతో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులు గజ్వేల్‌లోని డాక్టర్ నాగమున్నెయ్య ఆస్పత్రికి గురువారం సాయంత్రం తీసుకొచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ సుమలత శుక్రవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆస్పతి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే సుమలత మృతి చెందిందని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అక్కడికి చేరుకొని న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

యాసిడ్ తాగి...


మౌలానా మృతదేహం

పటాన్‌చెరు టౌన్: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు. ఏఎస్‌ఐ సురేందర్‌రెడ్డి కథనం ప్రకారం..పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన మౌలానా (65) కొద్ది రోజులుగా అధిక బరువు, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి మౌలానా బాత్‌రూమ్‌కు వెళ్లి యాసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు మౌలానాను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడి సోదరుడు యాకూబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీటెక్ విద్యార్థి...


నవీన్ మృతదేహం

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామానికి చెందిన వినోద్(20) బీటెక్ చదువుతున్నాడు. ఈనెల 11న నవీన్ గుమ్మడిదల నుంచి బొంతపల్లికి బైక్‌పై బయలు దేరాడు. టోల్‌గేట్ సమీపంలో వేగంగా బైక్‌పై వెళ్తున్న నవీన్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. నవీన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ విజయకృష్ణ తెలిపారు.

నేటి నుంచి ఆర్టీసీ బస్సు రూట్లు మార్పు

రాయదుర్గం: ఆర్టీసీ బస్సు రూట్లు మారాయి. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో గచ్చిబౌలి జంక్షన్ నుంచి కొండాపూర్ రోడ్డును 90 రోజులపాటు మూసివేస్తున్న నేపథ్యంలో ఈ మార్పులకు ఆర్టీసీ సంస్థ శ్రీకారం చుట్టింది. ఈ నెల 13వ తేదీ నుంచి ఆగస్టు 10 వ తేదీ వరకు ఈ మార్పు అమలులో ఉంటాయి.

- రూట్ నంబర్ 216కె/ఎల్ బస్సును లింగంపల్లి నుంచి మెహిదీపట్నం వెళ్లే బస్సు... రాడిసన్ హోటల్ ఎక్స్‌రోడ్డు నుంచి మీనాక్షి టవర్స్, ఐకియా, బయోడైవర్సిటీ ఎక్స్ రోడ్డు రూట్ ద్వారా రాకపోకలు జరుగుతాయి.
- రూట్ నంబర్ 221 బస్సు మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి మంచిరేవుల బస్సును... రాడిసన్ హోటల్, డీఎల్ఎఫ్, ట్రిపుల్‌ఐటీ క్రాస్ రోడ్స్ నుంచి గచ్చిబౌలి వరకు రాకపోకలు జరుగుతాయి.
- రూట్ నంబర్ 10 హెచ్‌డబ్ల్యూ బస్సు సికింద్రాబాద్ నుంచి వేవ్‌రాక్.. బస్సును రాడిసన్ హోటల్, డీఎల్ఎఫ్, ట్రిపుల్‌ఐటీ క్రాస్ రోడ్స్, విప్రో సర్కిల్ మీదుగా రాకపోకలు చేస్తాయి.
- ఈ రూట్ మార్పులను 90 రోజులపాటు అమలు చేస్తామని, ప్రయాణికులు గమనించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్ నిజాయతీ


యశోదకు నగలను అప్పగిస్తున్న మెదక్ ఆర్టీసీ డీఎం రవిచంద్ర

రేగోడ్(మెదక్): ఎనిమిది తులాల బంగారం, 13 తులాల వెండి ఆభరణాలు ఉన్న బ్యాగును ప్రయాణికురాలు మరిచిపోయింది. మెదక్ ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఆ బ్యాగును గమనించి డిపో మేనేజర్‌కు అందజేశాడు. చివరకు అది బాధితురాలకు అందింది. వివరాల్లోకి వెళితే.. మెదక్ ఆర్టీసీ బస్సు డిపో నుంచి ఉదయం, సాయంత్రం రేగోడ్ వరకు బస్సు సర్వీసు నడుపుతున్నారు. టేక్మాల్ మండలం తంప్లూర్ గ్రామానికి చెందిన యశోద కొత్వాన్‌పల్లిలోని సోదరుడి ఇంటికి గత బుధవారం వచ్చింది. తిమ్మాపూర్‌లో ఈనెల 11న పెళ్లికి ఆమె వెళ్లింది. శుక్రవారం మెదక్ బస్సు డిపోలో ఇంటికి వెళ్దామని పెద్దశంకరంపేటలో దిగింది. ఆ తర్వాత వేరే బస్సులో టేక్మాల్‌కు వెళ్లి నగల బ్యాగుకోసం చూడగా కనిపించలేదు. దీంతో బాధితురాలు లబోదిబోమంది. తన బస్సు బ్యాగు ఉన్న విషయాన్ని గమనించిన డ్రైవర్ షాదుల్లా మెదక్ డీఎం రవిచంద్రకు అప్పగించారు. బాధితురాలు యశోద డిపోనకు వెళ్లి విషయం చెప్పగా, వివరాలు తెలుసుకున్న అనంతరం బాధితురాలికి డీఎం రవిచంద్ర నగలను అప్పగించారు. నిజాయతీ చాటుకున్న బస్సు డ్రైవర్ షాదుల్లాను డీఎం, సిబ్బంది అభినందించారు.

వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య

భార్యతో గొడవ పడి భర్త, కట్నం వేధింపులు భరించలేక ఓ వివాహిత, జీవితంపై విరక్తి చెంది ఓ మహిళ ఇలా వేర్వేరు చోట్ల ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు.

కట్నం వేధింపులు భరించలేక...


మమత మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

హత్నూర(సంగారెడ్డి): హత్నూర ఎస్‌ఐ లక్ష్మారెడ్డి కథనం ప్రకారం... చౌటకూరు మండలం చక్రియాల గ్రామానికి చెందిన మన్నె సుక్కమ్మ- సత్యనారాయణ దంపతులకు ముగ్గురు కూతుళ్లు. 2017లో చిన్న కూతురు మమత(23) వివాహం హత్నూరకు చెందిన ప్రవీణ్‌తో జరిగింది. పెళ్లి సమయంలో కట్నం కింద ఆరు తులాల బంగారం, 40 తులాల వెండి కడియాలు, 20 తులాల వెండి కాళ్ల గొలుసులు ఇచ్చారని మృతురాలి బంధువులు తెలిపారు. అయితే అదనంగా మరో రెండు తులాల బంగారం ఇవ్వాలని కొద్దిరోజులుగా మమతతో ప్రవీణ్ గొడవ పడుతున్నాడు. దీంతో శుక్రవారం మమత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కట్నం కోసం వేధిస్తున్నాడంటూ మృతురాలి తల్లి సుక్కమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. కాగా, మృతురాలికి ముగ్గురు కుమారులు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని జిన్నారం సీఐ వేణుకుమార్ పరిశీలించారు.

భార్యతో గొడవపడి..


హనుమంతు మృతదేహం

పటాన్‌చెరు టౌన్: భార్యతో గొడవపడి ఓ భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌కు చెందిన హనుమంతు(34) స్క్రాప్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలం క్రితం హనుమంతు బ్యూటీ పార్లర్ పెట్టగా, అందులో నష్టం వచ్చింది. అప్పటి నుంచి హనుమంతు, ఆయన భార్య జయశ్రీ నడుమ తరచు గొడవ జరిగేది. దీంతో మనస్తాపం చెందిన హనుమంతు ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు రాడ్‌కు శుక్రవారం తెల్లవారుజామున చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. హనుమంతును చికిత్స కోసం ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి, అక్కడ నుంచి పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రి తీసుకెళ్లగా, పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని వెల్లడించారు సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.


వివాహిత ఆత్మహత్య


శ్రీలత మృతదేహం

మెదక్ రూరల్: కుటుంబ కలహాలతో వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి గ్రామానికి చెందిన శ్రీలత(28)కు మెదక్ మండలం జానకంపల్లి గ్రామానికి చెందిన దివిటి నర్సింలుతో 2016లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. బుధవారం రాత్రి కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెందిన శ్రీలత ఇంట్లో దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు చెప్పారు. కుటుంబ సమస్యలతోనే తన కూతురు చనిపోయిందని, ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని మృతురాలి తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో విషం కలిపారా ?


నాదులాపూర్ చెరువులో తేలిన చేపలు


చనిపోయిన చేపలను గట్టుపై వేసిన మత్స్యకారులు

రెండు రోజుల వ్యవధిలో ఐదు వేల చేపలు మృత్యువాత

జోగిపేట(అందోల్): కేవలం రెండురోజుల వ్యవధిలో 5 వేల చేపలు చనిపోవడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ఎవరైనా విషం కలిపారా అంటూ వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అందోల్ మండల పరిధిలోని నాదులాపూర్ గ్రామ పటేల్ చెరువులో గురువారం మధ్యాహ్నం 2వేల చేపలు చనిపోయి నీటిపై తేలాయి. దీంతో మత్స్యకారలు వాటిపై తీసి గట్టున వేశారు. శుక్రవారం ఉదయం కూడా 3వేలకుపైగా చేపలు వరకు చనిపోయి నీటిపై తేలాయి. దీంతో మత్స్యకారులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారులు ఈ ఏడాది 60వేల చేప పిల్లలను వదిలారు. ఒక్కొక్క చేప 2 నుంచి 3 కిలోల వరకు బరువు పెరిగింది. చేపలు చనిపోతున్న విషయం మత్స్యకారులు అధికారులకు చెప్పినా వారు ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. చెరువులోని నీటిని కార్యాలయానికి తీసుకొని రావాలని అధికారులు చెప్పారు. మత్స్యశాఖ గ్రామ అధ్యక్షుడురాజుతో కలిసి మత్స్యకారులు శుక్రవారం సంగారెడ్డికి వెళ్లి అధికారులను కలిశారు.